క్లుప్తంగా

స్వయంపాలన దినోత్సవం



వర్ధన్నపేట : మండలంలోని దివిటిపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఐదో తరగతి విద్యార్థి అక్షయ హెచ్ఎంగా, ఎంఈఓగా అభిరామ్, పీఈటీగా వరుణ్, ఉపాధ్యాయులుగా స్పందన, చైత్ర, సింధు, శ్రీజ, నిషి చక్కగా విధులు నిర్వహించి అందరిని అబ్బురపరిచారు. ఈ సందర్భంగా హెచ్ఎం డి. చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రోత్సహించాలనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, విజయలు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి



ఖానాపురం : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని ఏపీడీ సాయి చరణ్ అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలతో బుధవారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కొంత కాలంగా పెండింగ్‌లో ఉంటున్న నిధుల విషయంపై ఏపీడీ దృష్టికి తీసుకెళ్లారు. కొద్ది రోజుల్లో బిల్లులు పడనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు సరైన పనిదినాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ సునీత, తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా



గీసుకొండ : మండలంలోని గంగదేవిపల్లి వరంగల్–నర్సంపేట రహదారి మలుపు వద్ద బుధవారం వరంగల్ వైపు వెళ్తున్న బొగ్గు లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడగా, క్లీనర్‌కు చేయి విరిగిందని స్థానికులు తెలిపారు.

వీఓఏను తొలగించాలి

దుగ్గొండి : మండలంలోని మందపల్లి స్ఫూర్తి గ్రామైక్య సంఘంలో పనిచేస్తున్న వీఓఏ మొగ్గం రజితను తొలగించాలని వివిధ సంఘాల సభ్యులతో కలిసి వీఓ సంఘం అధ్యక్షురాలు పెండ్యాల రమ బుధవారం ఏపీఎం రాజుకుమార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పెండ్యాల రమాదేవితో పాటు సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ




గీసుకొండ : మండల కేంద్రంలోని పేదపిల్లలకు లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అలాగే దివ్యాంగురాలు వంగ ఉమాదేవి తన కుమారుడిని పోషించడం ఇబ్బందిగా ఉందని చైల్డ్‌లైన్–1098కి సమాచారం ఇవ్వడంతో చైల్డ్‌లైన్ డైరెక్టర్ ఫాదర్ విజయ్‌పాల్‌రెడ్డి ఆదేశాల మేరకు నిత్యావసరాలు పంపిణీ చేసినట్లు జిల్లా కోఆర్డినేటర్ వీరబాబు తెలిపారు. మండల కోఆర్డినేటర్ నిర్మల మేరీ, లోడి సంస్థ మాజీ డైరెక్టర్ ఫాదర్ రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌లు..

పర్వతగిరి : విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదువుకోవాలని వీఏకే ఫౌండేషన్ ప్రెసిడెంట్ అరవింద్‌కుమార్, జనరల్ సెక్రటరీ, వరంగల్ తూర్పు బీజేపీ నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.30వేల విలువ చేసే బెల్ట్‌లు, టై, ఐడీ కార్డులు, ఇతర సామగ్రిని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అడ్వైజర్ కె.త్రిలోక్, స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక పూజలు



దర్గాలో పూజలు చేస్తున్న ఏసీపీ సంపత్‌రావు

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేటలో ఉర్సు ఉత్సవాలలో భాగంగా గుండం చెరువు కట్టపై ఉన్న దర్గాలో బుధవారం గంధం తీసే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, ఎస్సై నవీన్‌కుమార్, జబ్బార్, షరీఫ్, ఎస్కే సర్దార్ పాల్గొన్నారు.

చెత్త సేకరణలో నిర్లక్ష్యం

- మండలంలో 20డంపింగ్ యార్డులు
- పట్టించుకోని అధికారులు



రంగాపురం డంపింగ్ యార్డ్

ఖానాపురం : స్వచ్ఛ తెలంగాణ.. స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసింది. అనేక నిధులు కేటాయించి నిర్మాణాలు చేయించినప్పటికి వినియోగం మాత్రం పూర్తిస్థాయిలో లేకపోవడంతో నిరుపయోగంగా మారుతున్న పరిస్థితి నెలకొంది.

ఖానాపురం మండల వ్యాప్తంగా 20 గ్రామపంచాయతీల్లో డంపింగ్ యార్డుల నిర్మాణాలు చేపట్టారు. అయితే కొన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో నిర్మాణాలు కాగా, మరికొన్ని గ్రామాల్లో ఆలస్యంగా చేపట్టారు. ప్రతీ గ్రామపంచాయతీకి ప్రభుత్వం లక్షల రూపాయలు నిధులు వెచ్చించి యార్డులను ఏర్పాటు చేయించింది. యార్డుల్లో తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుల తయారీ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రతీ గ్రామపంచాయతీకి ట్రాక్టర్లను సైతం కొనుగోలు చేసుకోవడానికి నిధులు కేటాయించారు. ప్రతీ గ్రామంలో తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తీసుకురావాల్సి ఉంటుంది. తడి, పొడి చెత్తతో డంపింగ్ యార్డుల్లో తయారు చేసిన సేంద్రియ ఎరువులను విక్రయించుకుని వచ్చిన ఆదాయాన్ని గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం వినియోగించుకోవాలి. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికి ఆచరణలో మాత్రం పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణ సైతం జరుగకపోవడంతో డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఘనమైన ఆశయంతో నిర్మించిన డంపింగ్ యార్డులు ఆచరణలో అంతంత మాత్రంగానే వినియోగం జరుగుతుండడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది.

పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం

గ్రామీణ ప్రాంతాల్లో తడి, పొడి చెత్తను సేకరించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డులకు తరలించాల్సి ఉంటుంది. కానీ అధికారులు నిర్లక్ష్యంతో తడి, పొడి చెత్త సేకరణ చేపట్టడం లేదు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. అడపా దడపా సేకరించిన చెత్తను తీసుకువెళ్లి పడేసి వస్తున్న పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డంపింగ్ యార్డులను పూర్తిస్థాయిలో వినియోగించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉండడంతో డంపింగ్ యార్డుల్లో ఎరువుల తయారీ, తడి, పొడిచెత్త సేకరణలో నిర్లక్ష్యం కనబడుతోంది.

ప్రజలు సహకరించాలి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తడి,పొడి చెత్తను వేరు చేయాలి. ప్రతీ రోజు ఉదయాన్నే ఇంటి ముందుకు వచ్చే గ్రామపంచాయతీ వాహనం, ట్రాక్టర్లకు అందించాలి. డంపింగ్ యార్డులను పూర్తిస్థాయిలో వినియోగించేందుకు కృషి చేస్తున్నాం. పంచాయతీ కార్యదర్శులకు ఎప్పటికప్పుడు తెలియజేయడం జరుగుతుంది.

– రవి, ఎంపీఓ, ఖానాపురం

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న విశ్వబ్రాహ్మణులు

నర్సంపేట : పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణుల చేతివృత్తుల సంఘం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి కురిమిళ్ల సుదర్శన్‌చారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన జాతీయ అధ్యక్షుడు రాచమల్ల పున్నమాచారి మాట్లాడారు. విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణుల చేతివృత్తి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు రవీంద్రచారి, చంద్రమౌళి, రమణాచారి, రుద్రమచారి, ప్రసాద్, సత్యం, జనార్దన్, బ్రహ్మచారి, కవిత, రేణుక, రజిత, రవీంద్రచారి, లక్ష్మణచారి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఓగా శ్రీధర్‌రాజు



చెన్నారావుపేట : మండల పంచాయతీ అధికారిగా అంబటి శ్రీధర్‌రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి పంచాయతీ అధికారిగా పనిచేస్తూ చెన్నారావుపేట ఎంపీఓగా బదిలీపై వచ్చారు.

బోదకాలు నివారణకు చర్యలు

వర్ధన్నపేట : ఫైలేరియా(బోదకాలు) వ్యాధి నివారణ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఇల్లంద ఎంపీటీసీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం గ్రామంలోని 1, 2 ఆరోగ్య ఉప కేంద్రాల్లో బోదకాలు వ్యాధి బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడ్డి రాజ్‌కుమార్, కార్యదర్శి రామారావు, వార్డు సభ్యులు, ఆరోగ్య కార్యకర్తలు సరోజ, రమాదేవి, అపరంజి, ఆశ వర్కర్లు శోభ, కోమల, అన్నపూర్ణ, రాధిక, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలి

వర్ధన్నపేట : రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని బీజేపీ జిల్లా నాయకుడు కుందూరు మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 10నుంచి బీజేపీ నిర్వహిస్తున్న ప్రజాగోస బీజేపీ భరోసా యాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్నర్ సమావేశాలు శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, శక్తి కేంద్రం కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

నిధులు కేటాయించకపోవడం బాధాకరం

చెన్నారావుపేట : బడ్జెట్‌లో రజక, నాయీబ్రాహ్మణులకు నిధులు కేటాయించకపోవడం బాధాకరమని మండల రజక సంఘం బాధ్యుడు చాపర్తి రాజు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంఘం బాధ్యులు రమేష్, మధుకర్, వంశీ, ప్రశాంత్, రవి, కిరణ్, రంజిత్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

పర్వతగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ లూనావత్ కమలపంతులు అన్నారు. ఈ మేరకు మండలంలోని శ్రీనగర్ రైతు వేదికలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళ్ల అద్దాలు పంపిణీ చేశారు.

గేట్‌వాల్వ్ తొలగింపు

ఖానాపురం : మండలంలోని వేపచెట్టుతండా శివారులో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గేట్‌వాల్వ్ ను తొలగించి సమీపంలో ఉన్న కుంటను నింపుతున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం భగీరథ సిబ్బంది అటువైపుగా వెళ్లగా గేట్‌వాల్వ్ ద్వారా నీటి చౌర్యం జరుగుతున్నట్లు గుర్తించి వెంటనే గేట్‌వ్వాల్‌ను మూసివేశారు. భగీరథ అధికారులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందడి

రాయపర్తి : మండలంలోని సన్నూరు వెంకటేశ్వరపల్లిలోని వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందడి నెలకొంది. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యహోమం, బలిహరణం, శేషవాహనసేవ, గంధవళి ఉత్సవం, బత్తీసలాట, మహాపూర్ణాహుతి, ధ్వజారోహణం కార్యక్రమాలను నిర్వహించారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

నెక్కొండ : మండల కేంద్రానికి చెందిన మేరుగు ఐలయ్య ఇంట్లో పేకాట ఆడుతున్న సమాచారంతో సీఐ ఆదేశాల మేరకు పోలీసులు దాడులు చేశారు. దాడుల్లో రూ. 8,300 నగదు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మేరుగు ఐలయ్యతోపాటు కాకర్ల నవీన్, శ్రీరంగం సంపత్, కొడారి రాజును అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై సీమాఫర్హీన్ పేర్కొన్నారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన లారీ

ఖానాపురం : డివైడర్‌పైకి లారీ దూసుకెళ్లిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రమట్టి లోడుతో మహబూబాబాద్ వైపు వెళ్తున్న లారీ ఖానాపురం శివారులో ప్రమాదవశాత్తు డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఎలాంటి సూచిక బోర్డు లేకపోవడంతోనే డివైడర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గీసుకొండ : మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణం పనులను జెడ్పీటీసీ ధర్మారావు, సర్పంచ్ బాబు బుధవారం ప్రారంభించారు.

సంగెం : మండలంలోని గాంధీనగర్, నార్లవాయిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ కళావతి బుధవారం ప్రారంభించారు.

విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం



కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. ఈ మేరకు విద్యారంగానికి బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ కళాశాల ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. విద్యారంగానికి 4.57శాతం శాతం మాత్రమే బడ్జెట్ పరిమితం చేయడం ప్రభుత్వ వైఖరి అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, మౌనిక, రమ్య, సంగీత, మౌనిక, రాజు, శ్రీనివాస్, కృష్ణ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలువురి పరామర్శ

నర్సంపేట రూరల్ : పట్టణంలోని వల్లభ్‌నగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రిలో చేర్చి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్ ఆస్పత్రికి చేరుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలను సందర్శించి కిచెన్, హాలుతో పాటు ఫుడ్ మెనూ, డార్మెటరీ, హాస్టల్ పరిసరాలను పరిశీలించి భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ గోపాల్, నర్సంపేట తహసీల్దార్ రామ్మూర్తి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌నారాయణ, యువరాజు, సదానందం, ప్రిన్సిపాల్ కుమారస్వామి, పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల వినతి

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యంను సస్పెండ్ చేయాలని ఏఐఎఫ్‌డీఎస్, ఏబీవీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు ఆర్‌సీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ ఆధ్వర్యంలో పరామర్శించారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



వర్ధన్నపేట: పాదయాత్రలో నమిండ్ల శ్రీనివాస్



దుగ్గొండిలో.. దొంతి మాధవరెడ్డి తదితరులు

వర్ధన్నపేట : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వర్ధన్నపేట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని నల్లబెల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి హాథ్ సే హాథ్ జోడోయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి పాలనతో ప్రజలు విసుగెత్తారన్నారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని, నిరుద్యోగ భృతి అందిస్తామని, రైతుబీమా, రుణమాఫీ వంటి హామీలు తుంగలో తొక్కారన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రతి ఇంటికి చేరవేసి ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్, నాయకులు తాటికాయల దిలీప్, కొమ్ము రమేష్, మల్లెపాక సమ్మయ్య, గుంటి కుమారస్వామి, పోశాల వెంకన్న, కార్యకర్తలు జోడో యాత్రలో పాల్గొన్నారు.

11 నుంచి నియోజకవర్గంలో పాదయాత్ర

11 నుంచి వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర కొనసాగుతుందని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, వార్డు కౌన్సిలర్ సమ్మెట సుధీర్ అన్నారు. బుధవారం కార్యకర్తలతో వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో బంగారు సదానందం, ఎర్ర శ్రీకాంత్, బాబు, పాపారావు, ప్రభాకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం: దొంతి మాధవరెడ్డి

దుగ్గొండి : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రతి ఒక్కరూ చేయి చేయి కలపాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా దొంతి మాధవరెడ్డి కేశవాపురం, లక్ష్మీపురం, బంధంపల్లి, పొనకల్, నాచినపల్లి గ్రామాలలో బుధవారం పాదయాత్ర నిర్వహించారు. మొదట కేశవాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రైతుల పంట చేలలోకి వెళ్లి కూలీలతో కలిసి కూర్చుని బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కరెంట్ సమస్యపై రైతుల బావి వద్దకు వెళ్లి స్వయంగా సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల కూడళ్లలలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, తోకల శ్రీనివాసరెడ్డి, పాలాయి శ్రీనివాస్, ఎర్రల్ల బాబు, వేముల సాంబయ్య, కర్నాటి పార్వతమ్మ, వలస రామ్మూర్తి, పెండ్యాల రాజు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, మాదాసి సాంబయ్య, సర్పంచ్ మమత, కంచరకుంట్ల నర్సింహారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు కాంగ్రెస్ భయపడదు

చెన్నారావుపేట : పిట్ట బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని నర్సంపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ.2వేల కోట్లు పెట్టి ప్రగతి భవన్‌ను నిర్మించడం బంగారు తెలంగాణ కాదన్నారు. నిరుపేదలకు అండగా నిలువడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు.

'చలో హైదరాబాద్' కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బాధ్యులు

నర్సంపేట : హమాలీ కార్మికులకు వేతన భద్రతతో కూడిన సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ డివిజన్ ప్రధాన కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో హైదరాబాద్ కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు వీరారెడ్డి, మనోహరచారి, మల్లేష్, లింగన్న, కర్ణాకర్, శేఖర్, భాస్కర్, జవహర్‌లాల్, ఖలీల్, అఫ్జల్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమన్న బీఆర్ఎస్



దుగ్గొండి: గిర్నిబావిలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో పాడె మోస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీనివాస్



చెన్నారావుపేటలో..



నల్లబెల్లి: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



నెక్కొండలో..



నర్సంపేట: అమరవీరుల స్థూపం వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట : ప్రగతి భవన్‌ను పేల్చి వేయాలని, కేటీఆర్ పట్ల పరుష పదజాలంతో దూషించిన రేవంత్‌రెడ్డి ప్రజలకు, ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణలు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి, దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్ మాట్లాడుతూ.. ఈ నెల 7న హాథ్ సే హాథ్ జోడో యాత్రలో రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రగతికి చిహ్నమైన ప్రగతి భవన్‌ను గ్రానైట్స్‌తో పేల్చేయాలని అనడం హేయమైన చర్య అన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పకుంటే పాదయాత్రను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్, జెడ్పీటీసీ లావుడ్యా సరోజ, పీఏసీఎస్ చైర్మన్‌లు మారం రాము, జలగం సంపత్‌రావు, సర్పంచ్‌లు లావుడ్యా హరికిషన్, మాలోత్ పూర్ణ, ఆలకుంట సురేందర్, జి.కుమార్, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : ప్రగతి భవన్‌ను పేల్చివేయాలని, మంత్రి కేటీఆర్‌ను అసభ్య పదజాలతో దూషించడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

గిర్నిబావిలో శవయాత్ర..

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో రేవంత్‌రెడ్డి శవయాత్రను బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో దహనం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడారు. హద్దులు మీరి స్థాయి మరచి మాట్లాడితే నర్సంపేటలో వీధుల్లో ఏ కాంగ్రెస్ నాయకుడిని తిరగిచ్చేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, రైతు మండల అధ్యక్షుడు సుకినె జేశ్వర్‌రావు, పొన్నం మొగిలి, గుండెకారి రంగారావు, తోటకూరి రాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

చెన్నారావుపేట : అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి, రఫీ, సర్పంచ్ మల్లయ్య, రాంరెడ్డి, అబ్దుల్ గఫార్, రవి, కొండవీటి ప్రదీప్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి: అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, చెట్టుపల్లి మురళీధర్, గందె శ్రీనివాస్ గుప్త నానబోయిన రాజారాం, ఆంగోత్ పూల్‌సింగ్, బొట్ల ఎల్లస్వామి, ఊరటి అమరేందర్, చక్రపాణి, నన్నెసాహెబ్, అబ్బు జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మల్టీపర్పస్ విధానం వద్దు'

నెక్కొండ: పంచాయతీ ఉద్యోగ, కార్మికులకు నష్టాన్ని కలిగించే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. నెక్కొండ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న పాదయాత్ర వాల్ పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈనెల 12న పాలకుర్తిలో ప్రారంభం కానున్న పాదయాత్రలో ఉమ్మడి వరంగల్ జిల్లా జీపీ ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, 2/99 యాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్యా నరేష్, చెలకలపెల్లి వీరస్వామి, ఉపాధ్యక్షుడు ఈదునూరి సాయిలు, నాయకులు మేర్గు మదార్, సింగం హైమ, సింగారపు యాకస్వామి, కృష్ణ, ఉపేంద్ర, సబిత, జంపయ్య, రాజు, కొమురయ్య, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.